ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
03-10-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 30 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# పూల పండగకు వేళాయే..!
## తెలంగాణ బతుకమ్మ పండగ

ప్రకృతిని ఆరాధిస్తు అత్యంత వైభవంగా జరుపుకునే పూలపండుగ బతుకమ్మ సంబరాలకు తెలంగాణ వేదికయ్యింది. నేడు ఎంగిలిపూల బతుకమ్మతో పూల పండుగ ప్రారంభమవుతుంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించే పనిలో మహిళలు నిమగ్నమయ్యారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడేందుకు మహిళలంతా సిద్ధమయ్యారు.

**జయభేరి, హైదరాబాద్ :**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతకమ్మ పండుగకు సర్వం సిద్ధమయింది. ఆశ్వీయుజ శుద్ధ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు సంబరంగా వేడుకలు జరుగుతాయి. దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. 9 రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ సంబరాల్లో మునిగితేలుతారు. ఊరు వాడ చిన్నా పెద్ద తేడా లేకుండా తెలంగాణ వ్యాప్తంగా మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చుతారు. సాయంకాలం ప్రధాన కూడళ్ళకు బతుకమ్మలను తీసుకెళ్ళి వాటి చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ ఆడిపాడిపాడుతారు.

**రోజుకో పేరుతో బతుకమ్మ వేడుకలు...**
తొమ్మిది రోజుల పాటు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలను రోజుకో పేరుతో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సంబరాలు నిర్వహిస్తారు. రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తారు.
తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజు సద్దుల బతుకమ్మ నిర్వహిస్తారు. చివరి రోజు సద్దుల

# రాష్ట్రం, దేశం సుఖసంతోషాలతో ఉండాలి
## పాడిపంటలతో వర్ధిల్లాలి: సీఎం రేవంత్

ఏ రాష్ట్రంలో అయితే ప్రశాంతమైన వాతావరణం నెలకొని, సంప్రదాయాలు కాపాడబడుతాయో, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించే వాళ్లకు ఎక్కడైతే గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.



**జయభేరి, హైదరాబాద్ సిటీ, అక్టోబరు 2:**
అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దుండిగల్ ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్త సభా మంటపాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారు తెలంగాణకు విచ్చేసినందుకు రాష్ట్ర ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల ప్రారంభ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ ముఖ్యమంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
మైసూర్‌లో జరగాల్సిన దసరా నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలను స్వామీజీ వారు ఇక్కడ నిర్వహించడం తెలంగాణకు శుభ సూచకమని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ప్రార్థనాలయాన్ని తెలంగాణ భక్తులే నిర్మించారని గణపతి సచ్చిదానంద స్వామిజీ అన్నారు.



# నా విడాకుల్లో రాజకీయ ప్రమేయం లేదు

హీరో నాగచైతన్యసమంత విడాకులను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. మంత్రి వ్యాఖ్యలపై హీరోయిన్ సమంత స్పందించారు. తన విడాకులు పరస్పర అంగీకారంతో జరిగాయన్నారు. ఎటువంటి రాజకీయ కుట్ర లేదన్నారు.

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 2:**
హీరో నాగ చైతన్యసమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన సంచలన ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యాఖ్యలను హీరో నాగార్జున ఖండించారు. సినీ




# ఎవరూ చెత్త పన్ను కట్టాల్సిన అవసరం లేదు


సీఎం చంద్రబాబు ప్రకటన

**ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం విధించిన చెత్త పన్నును రద్దు చేసింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు చెత్త పన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు.**
ఇవాళ్టి నుంచి ఎవరూ చెత్తకు పన్ను కట్టాల్సిన అవసరంలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. చెత్త మీద పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే కేబినెట్ లో ఈ నిర్ణయాన్ని ఆమోదిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న మరో చెత్త నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. మచిలీపట్నంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు. మచిలీపట్నంలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగుతూ, వారి

# ఇక మూడో ప్రపంచ యుద్ధమేనా?



ఇజ్రాయెల్ పై ఇరాన్ క్షిపణి దాడులతో మధ్య ప్రాచ్యం మరింత ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ పై ప్రతిదాడులకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో.. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి ప్రారంభమేనని పలువురు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో థర్డ్ వరల్డ్ వార్ హ్యాష్‌ట్యాగ్



# శుక్రయాన్ లాంచ్ తేదీ ఇదే..

చంద్రయాన్ 3 విజయం తరువాత ఇస్రో ఇప్పుడు మిషన్ శుక్రాయాన్ కోసం సన్నాహాలు ముమ్మరం చేసింది. మిషన్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారో ప్రకటించారు. చంద్రయాన్ 3 విజయం తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శుక్ర గ్రహానికి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఈ మిషన్‌లో వ్యోమనౌక గ్రహాన్ని చేరుకోవడానికి 112 రోజులు



# క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా

మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్, నాగ చైతన్యసమంత విడాకుల వ్యవహారం ముడి పెడుతూ కేటీఆర్ పై ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపారు.

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 2:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మంత్రిగా పనిచేస్తున్న కాలంలో ఫోన్ టాపింగ్ చేశారంటూ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. నాగచైతన్య సమంత విడిపోవడానికి కేటీఆర్ ప్రధాన కారణం అన్నారు. తన గౌరవానికి భంగం కలిగించాలన్న లక్ష్యంగానే సమంత నాగచైతన్య పేర్లను ముడిపెడుతూ తనపై ఆరోపణలు చేశారని కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేవలం

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## పూల పండగకు వేళాయే..!

బతుకమ్మనాడు తీరొక్క పూలతో నిలువెత్తు బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమ తో గౌరమ్మను తయారు చేసి పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం ఆటపాటలతో గౌరీ దేవిని కొలిచి చివరకు బతుకమ్మలను పారేనీళ్ళలో నిమజ్జనం చేస్తారు. పసుపు కుంకుమలతో ముత్తయిదు మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. పిండి వంటలను ప్రసాదంగా స్వీకరిస్తారు.

**ప్రకృతి పండుగ...**

పూలు వికసించే కాలంలో, జలాశయాల్లోకి సమృద్ధిగా నీళ్ళు చేరి పొంగిపొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుంది. భూమి, జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది బతుకమ్మ పండుగ. అలాంటి పండుగ వచ్చిందంటే చాలు వారం పది రోజుల ముందు నుంచే మహిళలంతా పండుగ పనిలో నిమగ్నమవుతారు. కొత్తబట్టలు, తీరొక్క పూలు, మేకప్ కిట్లు, బంగారు వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీంతో మార్కెట్ అంతా సందడిగా మారుతుంది. బతుకమ్మ పండుగ పై పురాణ కథలు ఎన్నో ఉన్నా, బతుకునిచ్చే బతుకమ్మ వేడుక తమకు అతి పెద్ద పండుగ అని మహిళలు అభిప్రాయాపడుతున్నారు. ప్రకృతిని ఆరాధించే పండుగగా భావిస్తారు.

**పల్లె పట్నం సర్వం సిద్ధం...**

పుడమి తల్లికి నీరాజనాలు సమర్పించినట్లు జరుపుకునే బతుకమ్మ సంబరాలకు ఊరు వాడ పల్లే పట్నం అంతా సిద్ధమైంది. ఈసారి విస్తారంగా వర్షాలు కురిసి పాడిపంటలతో కళకళలాడుతుండడంతో కన్నుల పండువలా బతుకమ్మ వేడుకలు నిర్వహించే పనిలో మహిళలు నిమగ్నమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా విద్యాసంస్థల్లో బతుకమ్మ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈరోజు నుంచి ప్రతి పల్లెలో ప్రతి వాడలో బతుకమ్మ సంబరాలు నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఓవైపు బతుకమ్మ సంబరాలు, మరోవైపు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో తెలంగాణ పల్లెలన్నీ పండుగ వాతావరణంతో కలలాడుతున్నాయి.

## క్షమాపణ చెప్పకుంటే...

రాజకీయ కక్షతో, రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును వాడుకుంటున్నార న్నారు. ఒక మహిళ అయి ఉండి ఇంకొక మహిళ పేరును, సినిమా నటుల పేరును వాడుకొని వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దురదృష్టకరం అన్నారు. అసలు తనకు సంబంధమే లేని ఫోన్ ట్యాపింగ్, ఇతర అంశాల పైన కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు అసత్యపూరితమని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హోదాను దుర్వినియోగం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా కొండా సురేఖ చేసిన అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలు మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం అయ్యాయన్నారు. ఎలాంటి సాక్ష్యాదారాలు చూపించకుండా మాట్లాడిన కొండా సురేఖ ఒక మంత్రి అని, ఆమె చేసిన వ్యాఖ్యలను సాధారణ ప్రజలు నిజాలుగా భ్రమ పడే అవకాశం ఉందని కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులు అన్నారు. ఒక మంత్రిగా తన సహచర అసెంబ్లీ సభ్యుడు అని సోయి కూడా లేకుండా కొండా సురేఖ మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గతంలో ఇవే మాటలు మాట్లాడిన కొండా సురేఖకు నోటీసులు పంపించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ఇలాంటి అవాంఛనీయ వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖకు భారత ఎన్నికల సంఘం గట్టి హెచ్చరిక చేసిందని అయినా ఇలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలను కొనసాగిస్తున్నారన్నారు. కొండా సురేఖ ప్రణాళికబద్ధంగా కావాలనే పదేపదే అవే అబద్దాలను తన వ్యక్తిత్వాన్ని తగ్గించడం కోసం, నష్టం చేయడానికి చేస్తున్నారన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లీగల్ నోటీసులో డిమాండ్ చేశారు. దీంతోపాటు ఆమె బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి దురుద్దేశపూర్వక మాటలు మాట్లాడవద్దని సూచించారు. 24 గంటల్లోగా కొండా సురేఖ క్షమాపణ చెప్పకుంటే చట్ట ప్రకారం పరువు నష్టం దావాను వేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా పెడతానన్నారు.

## విడాకుల్లో రాజకీయ ప్రమేయం లేదు

ప్రముఖుల జీవితాలను రాజకీయాలకు వాడుకోవద్దని కోరారు. ఈ వివాదంపై నటి సమంత స్పందించారు. "నా విడాకులు వ్యక్తిగత విషయం, దాని గురించి ఊహాగానాలు చేయడం మానుకోవాలని నేను అభ్యర్థిస్తున్నాను. స్త్రీగా ఉండటానికి, బయటకు వచ్చి నిలబడి పోరాడటానికి....చాలా ధైర్యం, బలం కావాలి. ఈ ప్రయాణం నన్ను మార్చినందుకు గర్వపడుతున్నాను. దయచేసి చిన్నచూపు చూడకండి. ఒక మంత్రిగా మీ మాటలకు వాల్యూ ఉందని మీరు గ్రహించారని ఆశిస్తున్నాను. వ్యక్తుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. నా విడాకులు పరస్పర అంగీకారం, సామరస్యపూర్వకంగా జరిగాయి. ఎటువంటి రాజకీయ కుట్ర ప్రమేయం లేదు. దయచేసి నా పేరును రాజకీయ పోరాటాలకు దూరంగా ఉంచగలరా? నేను ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉంటాను. అలానే ఉండాలని కోరుకుంటున్నాను" అని హీరోయిన్ సమంత సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు.

**హీరో నాగార్జున స్పందన**

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై హీరో నాగ చైతన్య సైతం స్పందించారు. తన తండ్రి ట్విట్టర్ లో పోస్టు చేసిన పోస్టును రీట్వీట్ చేశారు. ఈ వ్యవహారంపై హీరో నాగార్జున స్పందించారు. "మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవలిసిందిగా కోరుతున్నాను" అని హీరో నాగార్జున ట్వీట్ చేశారు. నాగచైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆమె... చాలా మంది హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని విడిపోవడానికి కూడా కేటీఆర్ కారణమని సంచలన ఆరోపణలు చేశారు. "కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో మంది హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నాడు. డ్రగ్స్ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టాడు. నాగచైతన్య సమంత విడిపోవడానికి కారణం కేటీఆర్. చాలా మంది హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి బయటికి వెళ్లడానికి కూడా కారణం కేటీఆర్. ఈ విషయం అందరికీ తెలుసు" అని కొండా సురేఖ వ్యాఖ్యానించారు.

## పన్ను కట్టాల్సిన అవసరం లేదు

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం నేర్పించారని, బానిసత్వం వద్దు స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారని సీఎం చంద్రబాబు తెలిపారు. 2014 అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రారంభించారన్నారు. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్‌పై సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దానికి తానే ఛైర్మన్‌గా ఉన్నానని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చామన్నారు. రాష్ట్రంలో 2 లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామన్నారు. గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ సెంటర్లు ఏర్పాటు చేశామని, అయితే చెత్త తీసుకెళ్లడం మానేసి, షెడ్లకు సొంతానికి వాడుకున్నారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. పెద్ద మనసుతో సాలిడ్ వేస్ట్ కు షెడ్‌లు పెడితే కేంద్రం అందుకు నిధులు ఇచ్చిందన్నారు. వాటిని ఇష్టం వచ్చినట్లు చేసి నిధులు లేకుండా చేశారన్నారు. కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు కేవలం రెండు మాత్రమే పని చేస్తున్నాయన్నారు. మిగతావన్నీ పనికి రాకుండా చేశారని ఆరోపించారు. చెత్త నుంచి కరెంటు తయారీ ప్లాంట్లు పునరుద్ధరిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. రోడ్ల మీద చెత్త ఉండేందుకు వీలు లేదన్నారు. 2029 గాంధీ జయంతి నాటికి ఏపీని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

**పింగళి వెంకయ్య పేరుపై వైద్య కళాశాల**

వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. రోడ్లపై 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయిందన్నారు. సంవత్సరం ఈ చెత్తంతా శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలన్నారు. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదన్నారు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి స్వచ్ఛ సేవకులే కారణమన్నారు. ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారని, దాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరుపై వైద్యకళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

# బతుకమ్మ.. పండుగ, వేడుక.. సంఘటన.!?

# చరిత్ర మరువని సజీవ సాక్ష్యం...!

ఆనాటి చరిత్ర.. ఈనాటి తరానికి ఏం సందేశం అందిస్తుంది!? డీజేల దరువులు డప్పుల మోతలు అరుపులు కేకలు డాన్సులు ఇవేనా బతుకమ్మ అంటే.... మానప్రాణాలను పోగొట్టుకున్న యువతుల పోరాట స్పూర్తిగా నిదర్శనం బతకమ్మ... కాలాలు మారుతున్న మనుషులు మారుతున్న నాటి చరిత్ర కనుమరుగు అవ్వకుండా ఉండేందుకు కొన్ని పండుగలు మన జీవిత గమనంలో జ్ఞాపకాలుగా సంఘటనలుగా మిగిలిపోయాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన కొన్ని పండుగలు గురించి ఉన్నట్టు నిక్కచ్చిగా మాట్లాడుకుంటే ఒళ్ళు గగురు పొడిచే విధంగా ఉంటాయి. ఆ చరిత్ర ఎన్నటికీ మాయనిది... సద్దుల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ అనేక రూపాల్లో జనజీవన చిత్రాన్ని ప్రతిబింబిస్తూ సాగుతోంది. ఇదే విషయంపై "జయభేరి" సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ..!





✍ కదారి శ్రీనివాస్

సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ ఎనలిస్ట్, కవి, రచయిత, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అంటేనే పౌరుషాలకు,పోరాటాలకు పోరుగడ్డ.ఉద్యమాలకు పురుడు పూసుకున్న నేల... బానిసత్వం ఎంతైనా భరించిందే కానీ అఘయిత్యం చేస్తే సహించదు అని తెగేసి చెప్పిన ఈ నేల చరిత్రకు సజీవ సాక్ష్యం. అదే మనం ఇప్పుడు జరుపుకుంటున్న బతుకమ్మ పండుగ. చాలామంది బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు మంచిదే.. పట్టు పరికిణీలు లంగా వోణీలు నగలు వగైరా హంగులు ఆర్భాటాలు బతుకమ్మ పండుగకు మనకు కళ్ళ నిండుగా కనిపిస్తాయి. వాస్తవానికి బతుకమ్మ పండుగ తెలంగాణకే సొంతం ఎందుకు!? ఈ చరిత్ర తెలియక కొంతమంది ఇదొక పండుగ ఇది ఒక వేడుక అని భ్రమలో పడి డీజేల ఆటలు డాన్సులు లౌడ్ స్పీకర్ల మోతలు తెలంగాణ చరిత్రను పూర్తిగా అల్లరితనంగా మార్చేసే ఆటలు పాటలు ఇవే నా బతుకమ్మ అంటే!? కానే కాదు..తెలంగాణ సజీవంగా యదలో గాయాల్ని దాచుకుంది అంటే అది ఒక బతుకమ్మ . పండుగ కాదు ఇది ఒక మరపురాని సంఘటన. దీన్ని పండుగలా జరుపుకునే సాంప్రదాయానికి మనమే శ్రీకారం చుట్టుకున్నాం. దీనికి హిందూ సనాతన ధర్మం అంటూ ఒక ఆచార ధర్మాన్ని వ్యవహారాన్ని జోడించి 11 రోజులు అనేక రూపాల్లో అమ్మవారిని కొలుచుకునే ఒక సాంప్రదాయానికి పునాది వేసింది ఆనాటి మన హిందూ సాంప్రదాయం. ఇదిలా ఉంచితే.. బతుకమ్మ పండుగ తెలంగాణ గడ్డపైన ఓ ఆడపిల్లల మానప్రాణాలను పోగొట్టుకుంటున్న తరుణంలో పోరాటానికి సిద్ధమై తెగించి స్త్రీ ఆత్మ గౌరవానికి భంగం కలిగిన నాడు పిల్లి పులిలా మారి తిరగబడి పోరాటం సలిపి అడవులలో కలిసిన చరిత్రకు సజీవ సాక్ష్యం బతకమ్మ.

స్వాతంత్రం రాక మునుపు హైదరాబాదు రాష్ట్రంగా నిజాం పరిపాలనలో బానిస బతుకుల కింద తెలంగాణ బడుగులు బలహీనులు పేద మధ్యతర గతి జీవన చిత్రం అగమ్య గోచరంగా సాగుతున్న రోజులవి. పండించిన పంట ధనము ప్రతిదీ నైజాం దొరకు అప్పనంగా చెల్లించాల్సిందే.. లేకపోతే దొర పెట్టే హింసలకు ఆ దొరకు వత్తాసు పలికే మన తెలంగాణ అగ్రవర్ణ కులస్తుల కుటిల పన్నాగాలకు సామాన్య మధ్యతరగతి ప్రజలు పేదవారు ఎన్నో హింసలను కోర్చి బతుకును కన్నీటిపర్యంతంగా కొనసాగించారు. అలాంటి రోజుల్లో తెలంగాణ పల్లెల్లో రాతి బురుజులు ఎత్తుగా కట్టుకునేవారు నాటి నిరంకుశ నవాబులు. ఆ బురుజుల పైన పెద్ద కుర్చీ వేసుకొని భూతద్దం పెట్టుకొని నైజాం దొరలు వెకిలి వేషాలు వేస్తూ రాక్షస ఆనందాన్ని పొందుకునేలా ఒక ఆటకు శ్రీకారం చుట్టారు. పల్లెటూర్లలో 13 నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న యవ్వనంలో ఉన్న అమ్మాయిలను ఎంచుకొని వారిని నగ్నంగా ఒక గుండ్రంగా గీసిన గీత చుట్టూ తిరుగుతూ వంగి చెప్పట్లేసే ఆటకు నైజాం దొర ప్రాణం పోశాడు. ఒంటిపై ఒక్క నూలు పోగు లేకుండా తెలంగాణ పల్లె పడుచు వంగి చప్పట్లు వేస్తూ ఉంటే బురుజు పైనుంచి భూతద్దం పెట్టి చూస్తూ దొర రాక్షసానందం పొందుతూ నచ్చిన అమ్మాయితో సమయాన్ని గడిపేవాడు. అలాంటి తరుణంలో ఎంతోమంది పోరాడలేక సిగ్గుతో తలవంచుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఇది ఒక మరపురాని జ్ఞాపకం. ఇలా మానప్రాణాలను పోగొట్టుకున్న తెలంగాణ ఆడబిడ్డలు ఎంతోమంది.. వారిని ఈ చరిత్ర మరవదు. చరిత్రకు చెదలు పట్టదు. అలా ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్న తరుణంలో యధావిధిగా ఈ సమయంలో ఆనందాన్ని పొందుకునే ఆ నవాబు దొరకు బుద్ధి చెప్పాలనే సంకల్పంతో కొంతమంది యువతులు తెగించి చుట్టూ కాపలాగా ఉన్న నవాబు రక్షణ కవచాల నుంచి తుపాకులను అందుకొని విచక్షణ రహితంగా యువతులు కాల్పులు జరిపి అడవుల్లోకి పారిపోయారు. అలా పారిపోతూ పారిపోతూ, ఉన్నప్పుడు నవాబు దొర కూడా కాల్పులు జరిపాడు. ఆ కాల్పులకు తట్టుకోలేక తుపాకులు ఒంటికి తగిలి కారుతున్న రక్తంతో అడవుల్లో వడిగా పరిగెడుతున్నప్పుడు వారి రక్తపు మరకలు అడవిలో ఉన్న తంగేడు పూలను స్పర్శించాయి. అలా నవాబు దొరకు తిరగబడి పోరాటం చేసి అడవుల్లోకి వెళ్లిపోయిన ఆనాటి యువతుల మానప్రాణాలను కాపాడుకోవడానికి అడవుల్లోకి వెళ్లిన వారు ఇంతవరకు తిరిగి రాకపోవడం.. వారిని కన్న తల్లిదండ్రులు కంఠశోకానికి అవధులు లేకుండా పోయాయి. ఆ రాక్షసుల భారి నుండి పోరాడిన వీర వనితలను సగవురవంగా





పూజించేలా నాటి మన పెద్దలు ఒక సాంస్కృతికి జీవం పోశారు. వారి రక్తపు మరకలు ఉన్న తంగేడు పువ్వులను గునుగు పువ్వులను తీసుకువచ్చి పెత్తరామాస నాడు పెద్దలకు బియ్యం ఇచ్చే కార్యక్రమానికి నడుం కట్టి మన పూర్వీకులను తలుచుకునేలా కుటుంబ వ్యవస్థ బలపడేలా ఓ సాంప్రదాయానికి ప్రతికగా పర్వదినంగా జరుపుకొనడానికి ఆహ్వానం పలికింది. ఆనాడు తెలంగాణ పల్లెల్లో చదువు లేక తిండికి కూడా సరిగ్గా దొరకక అలాంటి పరిస్థితుల్లో బానిస బతుకుల కింద నలిగిపోయిన జీవితాలకు కష్టం వచ్చినా కన్నీళ్లు వచ్చినా చెప్పుకోవడానికి ఏ దేవుడు లేని ఆ రోజుల్లో చెట్టుకు పుట్టకు రాయికి రెప్పకు ముఖ్య అమ్మవారిగా సృష్టిని అమ్మగా ఆరాధించి పోషించిన ఆనాటి మన పూర్వీకుల చరిత్రలు ఎప్పటికీ మర్చిపోలేము. అలా అనేక రకాల పువ్వులను తీసుకువచ్చి ఒక వరుసలో పేర్చి అన్ని పువ్వులలో కెల్లా గునుగు తంగేడు పువ్వులకు వీరత్వాన్ని చూపించే విధంగా గునుగు పూలు సూరత్వాన్ని చూపించే విధంగా గునుగు పూలు మనకు స్ఫూర్తినిచ్చేవిగా మన పూర్వీకులు పువ్వులను ఆరాధించే ఒక భాగ్యాన్ని మనకు అందించారు. ఇది తెలంగాణ గడ్డకే సొంతం. అందుకే ఆనాటి నుండి ఈనాటి వరకు ఆడపిల్లలకి ప్రత్యేకమైనదిగా బతుకమ్మ పువ్వులను పూజిస్తూ సృష్టిని ఆరాధించే ఒక ధర్మానికి ఆచరణాత్మకంగా అడుగులు వేశారు. ఇక ఈ నిజాన్ని ఎవరు చెప్పకుండా అడవిలో పుట్టింది దేవత రూపం ఇది హిందూ సాంప్రదాయం అంటూ ఎన్నెన్నో భాష్యాలు చెబుతూ చరిత్రను అందంగా చూపించడానికి ప్రయత్నం చేశారు మనం పెద్దలు. కానీ వాస్తవం నిజం సత్యం అనే పదాలకు అర్థం లేకుండా పోతుంది కాబట్టి నాకు తెలిసిన ఈ సంఘటనను నేను చదువుకున్న ఆ జ్ఞాపకాలను అక్షర రూపంలో మీకు అందిస్తున్న...

పువ్వులను పూజించే ఒక గొప్ప సాంప్రదాయానికి ఏ సంస్కృతి లేని ఆనాడే పువ్వులను పూజించే ఒక గొప్ప సంస్కృతికి నాంది పలికి అడవుల్లోకి వెళ్లి మానప్రాణాలను పోగొట్టుకున్న మన అక్క చెల్లెళ్ల బతుకు బుద్ధి పాలు అవుతుంది అని తెలుసుకున్న నాడు వారు చల్లగా ఉండాలని బతుకు అమ్మ అంటూ కన్నీటి పర్యంతమై పువ్వులను పేర్చి అగరవత్తులు అంటించి పసుపు ముద్దను గౌరమ్మగా భావించి ఎల్లమ్మ తల్లిని పూజించే ఆ రోజుల్లో పసుపు ముద్దని తల్లిగా భావించి పువ్వులను యువతులకు గుర్తుగా అందంగా పేర్చి పూజ చేసుకొని వారిని అంటే బతుకమ్మను అమ్మవారిగా అనేక రూపాల్లో కొలిచి పూజించి చివరికి నీటిలో సాగనంతే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకే పోయిరా బతుకమ్మ మళ్లీ రా బతుకమ్మ అంటూ ఎంతోమంది ఆడపిల్లలు తమ పుట్టింటికి వచ్చి అత్తగారు పెట్టే బాధలను భర్త పెట్టే హింసలను పాటల రూపంలో తల్లి గారి ఇంటికి వచ్చి తమ స్నేహితులతో కలిసి సంతోషాలను దుఃఖాలను పంచుకొని వాటిని పాట రూపంలో పాడుకునేందుకు వీలుగా ఉయ్యాలో శ్రీరామ రామ ఉయ్యాలో అని ఇలా ఎన్నో అల ఊత పదాలతో ప్రజా నాలుకల్లో వాడుకల్లో శాశ్వతంగా నిధిలే పాటలు ప్రజాధరణం పొందుకున్నాయి నేటికీ సజీవంగా ఉన్నాయి. ఇది తెలంగాణ చరిత్ర ఇది తెలంగాణ బతుకమ్మ కున్న పచ్చి నిజం. అంతేకానీ అందంగా అపురూపంగా సృష్టికి నీళ్లకు ముడి పెడుతూ బతుకమ్మను ఒక పెద్ద దేవతగా సృష్టిస్తూ డీజేలా మోతలతో ఆటపాటలతో అనేక దరువులతో చిందేసే ఆటలు బతుకమ్మలో అస్సలు ఉండవు..

ఇది మన చరిత్రను మనమే వక్రీకరించుకున్నట్టు అవుతుంది కాబట్టి బతుకమ్మ అంటూ అమ్మవారిని పూజించుకొని మనం మన ఇంట్లోనే పువ్వులను పేర్కొని కన్నీటి పర్యంతమవుతూ నీటిలో సాగనంపే చరిత్రకు బతుకమ్మ ఒక పండుగగా మారింది. అందుకే తెలంగాణలో ఆత్మగౌరవ పోరాటం అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఒక నినాదం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. మన ఆత్మ గౌరవ పోరాటం అంటే బతుకమ్మ ఆనాడే చేసింది కాబట్టి ప్రతి స్త్రీ గౌరవంగా మర్యాదలతో పూజింపబడి ఆరాధింపబడి ప్రేమింపబడే వ్యక్తిగా మహా శక్తిగా ఎదగాలని బతుకమ్మ మనకు బోధిస్తుంది. అందుకే మనం బతుకు అమ్మ అని పిలిచాను కానీ మమ్మల్ని బతికి అమ్మ అని ఏనాడు ఆమెను కోరుకోలేదు. బతుకమ్మ అనే ఒక పదం తెలంగాణకే సొంతమై నాటినుండి నేటికి పూజలు అందుకుంటుంది అంటే బతుకమ్మ ఎవరో కాదు మన ఇంటిలో ఉన్న ప్రతి ఒక్క ఆడపిల్ల... ఆడబిడ్డను చల్లగా బతకాలని కోరుకుందాం ఆడపిల్లను అల్లరి చేష్టలతో వారిని అఘాయిత్యాలతో బాధించే వారిని చట్టానికి అప్పగించి చట్టపరంగా శిక్ష వేపిద్దాం... అంతేకానీ కండంతరాలు దాటింది అవధులు దాటింది బతుకమ్మ పండుగ అంటే ఇది కాదు కాదు అది అని ఒకరు భాషలు చెప్పడం కాదు. చరిత్ర తెలుసుకోవడం మన విధి...

## మూడో ప్రపంచ యుద్ధమేనా?

ట్రెండింగ్ లో కొనసాగుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ సంఘర్షణపై భారత్ సహా ప్రపంచ దేశాలు స్పందించాయి. లెబనాన్ రాజధాని బీరుట్ పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా చనిపోవడం ప్రధానంగా ఇరాన్, ఇజ్రాయెల్ ల మధ్య తాజా సంఘర్షణకు కారణమైంది. హెజ్బొల్లా నేతల హత్యలు, లెబనాన్ లో దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్ పై పెద్ద ఎత్తున బాలిస్టిక్ క్షిపణుల దాడి చేయడంతో మధ్యప్రాచ్యంలో మంగళవారం రాత్రి ఘర్షణ తీవ్రంగా పెరిగింది. ఈ దాడి ఇజ్రాయెల్ అంతటా అలజడి సృష్టించింది. ఇరాన్ క్షిపణి దాడులతో చివరకు ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతాన్యాహూ కూడా బంకర్ లోకి పరుగులు తీశాడని వార్తలు వచ్చాయి. దాంతో, మధ్య ప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు మొదట ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంగా ప్రారంభమైనప్పటికీ, క్రమేణా ప్రపంచవ్యాప్తమై మూడో ప్రపంచ యుద్ధంగా మారుతుందన్న భయాలు మొదలయ్యాయి. ఇజ్రాయెల్ రక్షణ దళాలు ప్రస్తుతం ఇరాన్ చేసిన క్షిపణి దాడిని అంచనా వేస్తున్నాయని, టెహ్రాన్ కు తగిన ప్రతిస్పందనను సిద్ధం చేస్తున్నాయని భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ప్రతినిధి గై నిర్ తెలిపారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఇజ్రాయెల్ తో పూర్తి స్థాయి యుద్ధాన్ని ప్రారంభించాలని భావిస్తే అది ఇరాన్ కు భారీ నష్టం చేకూరుస్తుందని అన్నారు. ఇజ్రాయెల్ పై దాడి చేయడానికి ఇరాన్ తో కలిసి వెళ్లాలని భావించే ఇతర దేశాలను నిర్ హెచ్చరించారు.

ఫలితం వారికి కూడా వినాశకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ కు చిరకాల మిత్రదేశంగా ఉన్న అమెరికా.. ఇరాన్ క్షిపణి దాడుల నేపథ్యంలో ఆ దేశానికి సైనిక సాయం అందించడానికి సిద్ధమైంది. క్షిపణులను నాశనం చేయడానికి సహాయపడే వ్యవస్థలను ఇజ్రాయెల్ కు యూఎస్ అందించనుంది. ఇందులో ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మధ్యప్రాచ్యంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని వైట్ హౌస్ మంగళవారం తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రపంచవ్యాప్తంగా భయాలు పెరగడంతో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు 'మూడో ప్రపంచ యుద్ధం' ట్యాగ్ లు, పోస్టులతో నిండిపోయాయి.

## శుక్రయాన్ లాంచ్ తేదీ ఇదే..

పడుతుందని ఇస్రో ప్రకటించింది. ఈ మిషన్ పేరు వీనస్ ఆర్బిటర్ మిషన్(వీవోఎం). వాహనాన్ని ఎప్పుడు లాంచ్ చేస్తారో ప్రకటించారు. శుక్రగ్రహంపైకి భారత్ మిషన్ చేయడం ఇదే తొలిసారి. శుక్ర గ్రహంపై పరిస్థితులు, భౌగోళిక లక్షణాలను అధ్యయనం చేయడం ఈ మిషన్ లక్ష్యం. ఈ మిషన్ కోసం రూ.1,236 కోట్లు (సుమారు 150 మిలియన్ డాలర్లు) భారత ప్రభుత్వం మంజూరు చేసింది. అన్నీ సవ్యంగా జరిగితే శుక్రయాన్1ను 2028 మార్చి 29న ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయడానికి భారతదేశం చేస్తున్న మొదటి ప్రయత్నం శుక్రయాన్1. ఇస్రోకు చెందిన శక్తివంతమైన ఎల్వీఎం3 (లాంచ్ వెహికల్ మార్క్ 3) రాకెట్‌ను ఈ మిషన్‌లో ఉపయోగించనున్నారు.

ప్రయోగించిన 112 రోజుల తర్వాత 2028 జూలై 19న ఈ వ్యోమనౌక శుక్రుడి ఉపరితలాన్ని చేరుకుంటుంది. అంతరిక్ష ప్రపంచంలో అందరి దృష్టినికి ఆకర్శిస్తున్న ఇస్రోకు ఇది పెద్ద విజయం కానుంది. శుక్రుడి రహస్యాలను ఛేదించడానికి, గ్రహం ఉపరితలంపై పరిస్థితులను అన్వేషించడానికి ఈ పరికరాలు శాస్త్రవేత్తలకు సహాయపడతాయి. శుక్రయాన్1 మిషన్‌లో ఇస్రోతో పాటు రష్యా, ఫ్రాన్స్, స్వీడన్, జర్మనీ వంటి దేశాలు కూడా పాల్గొంటున్నాయి. సూర్యుడు, శుక్రుడి వాతావరణాల నుంచి వచ్చే కణాలను అధ్యయనం చేసేందుకు స్వీడిష్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ ఫిజిక్స్(ఐఆర్ఎఫ్) ఇస్రోకు వీనస్ న్యూట్రల్స్ అనలైజర్ (వీఎన్ఏ) పరికరాన్ని అందించనుంది. వీనస్ ఆర్బిటర్ మిషన్ భారతదేశ అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను మరో అడుగు ముందుకు వేసేలా చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పేట్ బషీర్ బాగ్ ఏసిపి రాములు
- లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**జయభేరి, అక్టోబర్ 2:**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.టెక్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో ఆరాధ్య బ్లడ్ సెంటర్ సహకారంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేట్ బషీర్ బాద్ ఏసిపి కె రాములు, సిఐ విజయవర్ధన్, మున్సిపల్ చైర్మన్ కె రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ పలువురు ప్రజాప్రతినిధులు హాజరై గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారం అవుతామని పేర్కొన్నారు. గత 13 సంవత్సరాల నుండి ఈ రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ సభ్యులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీర్ బాద్ ఎస్సై సురేందర్ రెడ్డి ,మున్సిపల్ 11 వ వార్డు కౌన్సిలర్ పి నర్సింగ్ రావు గౌడ్ ,8 వ వార్డు కౌన్సిలర్ కె సురేశ్, రామాలయం మాజీ చైర్మన్ డి గోపాల్ రెడ్డి , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి జైపాల్ రెడ్డి ,రామాలయం మాజీ ధర్మకర్తలు పి నర్సింహ రెడ్డి , నర్సింగ్ రావు , నాయకులు ఆర్ నాగరాజ్ గౌడ్, కె నగేష్ గౌడ్ , మున్సిపల్ డిప్యూటీ ఈ ఈ సునీత మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ ,లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఎన్.వెంకటేశ్, ఎస్.కర్ణాకర్ రెడ్డి, ఎస్.నరేందర్ గౌడ్, జి శ్రీనివాస్ రెడ్డి, డి.నర్సింగ్ గౌడ్, టి.ప్రవీణ్ కుమార్, పి.రాజ శేఖర్ గౌడ్, జె.వెంకటేష్ మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అహింసా మార్గం ఒకటే విజయం

**జయభేరి, హైదరాబాద్ :**

జాతిపిత మోహనదాస్ కరంచంద్ గాంధీ (బాపూజీ), లాల్ బహదూర్ శాస్త్రి పుట్టినరోజు వేడుకలు టి.ఎన్.జి.ఓస్. యూనియన్, హైదరాబాద్ జిల్లా గృహకల్ప కార్యాలయంలో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. బాపూజీ చూపిన అహింస బాటలో భారతదేశం అన్నిరంగంలో ముందుకు దూసుకెళ్తుందని, జీవితంలో అహింసా మార్గం ఒకటే విజయ కేతనము చూపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్ కుమార్, సభ్యులు బాలరాజు, కే.ఆర్.రాజకుమార్, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక శాస్త్ర, నరేష్ కుమార్, ఖాలీద్ అహ్మద్, ముహమ్మద్ జహంగీర్ అలీ, ముహమ్మద్ వహీద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందిని సన్మానించిన జగ్గంగూడ గ్రామస్తులు

- కేసులను త్వరితగతిన చేధించడం పట్ల హర్షం వ్యక్తం



**జయభేరి, అక్టోబర్ 2:**

మేడ్చల్ జిల్లా జగ్గంగూడలో ఇటీవల జరిగిన పలు కేసులను పోలీసులు త్వరితగతిన చేధించారు . దీంతో పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ గ్రామస్తులు వారిని అభినందించారు. అదేవిధంగా శామీర్ పేట సీఐ శ్రీనాథ్, డి ఐ గంగాధర్, ఎస్ ఐ పరుషరామ్ లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అయితే ఇటీవల గ్రామానికి చెందిన చెవ్వ రాములమ్మ కేసును కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే పోలీసులు చేధించారు. పోలీసుల పట్ల ప్రజల్లో భయం తొలగిపోయి విశ్వాసం ఏర్పడుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు నాగరాజు, భూపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, విష్ణురెడ్డి, సుమలత, సాయిబాబు, ధర్మ రెడ్డి, బాల్ రెడ్డి, నాగరాజు, కృష్ణ రెడ్డి, కృష్ణ, మహంకాళి, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రముఖులు


**జయభేరి, అక్టోబర్ 2:**

నాగారం మున్సిపాలిటీ లోని 9వ వార్డు బాపూజీ నగర్ కాలనీలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహాత్ముని విగ్రహానికి నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ కోమీరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు బీజ్జా శ్రీను, మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి మరియు పలువురు నాయకులు పూల మాలలు అర్పించి ఘన నివాళి అర్పించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుని అంజలి ఘటించారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం అందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపూజీ కాలనీ అధ్యక్షులు యాకయ్య, విజయపురి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు, నాయకులు అబ్బోజు రాంసుధాకర్, పైళ్ల మల్లారెడ్డి, కొత్త గోపాల్ రెడ్డి, పంజలా నర్సింహా గౌడ్, చెండి శ్రీనివాస్, పంగ చంద్రయ్య, గంటా రమేష్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, ఉదయ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ సముదాయంలో వసతులు నిల్


- టైం టు టైం అద్దె వసూలు చేస్తున్న కార్యాలయ సిబ్బంది
- అధికారుల వైఫల్యం పై వెల్లువెత్తుతున్న విమర్శలు

**జయభేరి, అక్టోబర్ 2:**



ఇక్కడ కొంతమంది దుకాణాలు ఏర్పాటు చేసుకొని వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అయితే సమయానికి దుకాణాల అద్దె వసూలు చేస్తున్న కార్యాలయ సిబ్బంది కనీసం ఇక్కడ తగు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారాన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకాణల సముదాయ ఆవరణలో చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారుతున్నాయి. వీటిపై దృష్టి సారించాల్సిన అధికారులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపునీరు దుకాణంలోనికి రావడంతో లక్ష రూపాయల ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతిన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల తమకు లక్షల. రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు దాసరి కిషన్ వాపోయారు. ప్రతి నెల అద్దె వసూలు చేస్తున్న కనీస వసతులు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఈ సమస్యను పరిష్కరించి కనీస వసతులు కల్పించాలని వారు కోరుతున్నారు.

- మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల పరిషత్ దుకాణ సముదాయంలో మౌళిక వసతుల కల్పనలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు.





## మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు

- తుంకుంట మున్సిపాలిటీలో ఘనంగా మహాత్మాగాంధీ వేడుకలు
- గాంధీజీకి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్




**జయభేరి, అక్టోబర్ 2:**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని తుంకుంట మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, 5 వ వార్డు కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్ లు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సేవలకు గాను వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధి పోరాటం మరువలేనిదని అన్నారు. గాంధీజీ కన్న కలలు సాకారం చేసే దిశలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఇక దేవర యంజాల్, తుంకుంట, శామీర్ పేట, బొమ్మరాశి పేట, గ్రామాల్లో నిర్వహించిన మహాత్మా గాంధి జయంతి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ పాల్గొని గాంధీజీ కి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.



## వ్యక్తిగత దూషణలు అవసరమా మైనంపల్లి కి....

- కెసిఆర్, హరీష్ సారధ్యంలో ఆదర్శ జిల్లాగా సిద్దిపేట
- హరీష్ రావు కృషి ఫలితంగా పురోగతిలో కొల్లూరు విలేజ్
- కెసిఆర్ కు మద్దతు పలికిన నిర్వాసిత గ్రామాలు
- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 02 :**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గజ్వేల్ నిర్వాసిత గ్రామాల్లో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగవని, ముఖ్యంగా రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావు లేదని శాసనమండలి సభ్యులు వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ పట్ల గజ్వేల్ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ఇందుకు మూడుసార్లు ఆయన భారీ మెజారిటీతో గెలుపొందడమే నిదర్శనమని అన్నారు. అలాగే నిర్వాసిత గ్రామాల్లో సైతం తమ పార్టీకి మెజార్టీ వచ్చిందని, సర్వం కోల్పోయిన నిర్వాసితులను బిఆర్ఎస్ ప్రభుత్వం చేతనైన సహాయం చేసిందని, హామీ ఇచ్చిన ప్యాకేజీలు వర్తింపజేసిందని తెలిపారు. అయినప్పటికీ కొందరు వివిధ కారణాలతో ప్యాకేజీ పొందలేకపోగా, తాము అధికారం కోల్పోవడంతో వారిని పూర్తిస్థాయిలో ఆదుకోలేకపోయినట్లు చెప్పారు. అలాగే రంగనాయక సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్, మల్లన్న సాగర్ వంటి శాశ్వత ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడంతో తాగునీరు, సాగునీటి సమస్యకు పరిష్కారం లభించగా, మాజీ మంత్రి హరీష్ రావు దత్తత తీసుకున్న కొల్లూరు ఎంతో అభివృద్ధి సాధించిందని, 147 మంది దళితులకు దళిత బంధు వర్తింపచేసి ఆ కుటుంబాలను ఆర్థికంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నో విమర్శలు చేయగా, ప్రస్తుతం సాగునీరు అందిస్తుండడంతో కాంగ్రెస్ నేతల నోరు మూతబడినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులు సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయగా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు వాటిని తిరిగి సాధించి గజ్వేల్ ప్రజల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వివరించారు.

# ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం..!

- రాజకీయ బిక్ష పెట్టిన హన్మంతరావుపై విమర్శలా...?
- ప్రతాప్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది మైనంపల్లి...
- దమ్ముంటే " మైనంపల్లి" ని అడ్డుకో ప్రతాప్ రెడ్డీ...
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి
- కెసిఆర్ సమయం ఇవ్వకపోవడంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ వాయిదా



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 02 :**

ప్రతాపరెడ్డికి మైనంపల్లి హన్మంత రావు రాజకీయ బిక్ష పెట్టిడం వాళ్లనే ఎఫ్డిసి పేరు తెలిసిందని లేకపోతే ఎక్కడో పాలు అమ్ముకుంటుండే అని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన అప్పటి డిసిసిబి చైర్మన్ ఎలక్షన్ రెడ్డిని కాదని 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతాప్ రెడ్డికి టిడిపి టికెట్ ఇప్పించిన ఘనత మైనంపల్లికి దక్కుతుందని అన్నారు.

రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న రాజకీయ గురువు హన్మంతరావును విమర్శించడానికి మనసెలా వచ్చిందని నిలదీశారు. మైనంపల్లిని అడ్డుకుంటామని పేర్కొంటున్న ప్రతాప్ రెడ్డికి దమ్ముంటే రావాలని, అక్కడే చూసుకుందామని సవాల్ విసిరారు. గజ్వేల్ నియోజకవర్గానికి రూ 170 కోట్లు మంజూరయ్యాయని తప్పుదోవ పట్టిస్తున్న ప్రతాప్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి, ఫైనాన్షియల్ సాంక్షన్ చూపించాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రొసీడింగ్ తో మభ్యపెట్టగా, గత ప్రభుత్వంలో ఇలాంటి ప్రొసీడింగులు ఇచ్చి తప్పుదోవ పట్టించినట్లు ఎద్దేవా చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాల్సిన అప్పటి సీఎం కేసీఆర్ అవేమీ పట్టించుకోలేదని స్పష్టం చేశారు.

నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించక పోవడంతో బాధితులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ రేకుల షెడ్లలో నివాసముంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతాపరెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, అందుకుగాను టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పరిస్థితిని గుర్తుచేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో 806 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు సిద్ధంగా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగా నిరుపేద కుటుంబాలకు ఇవ్వలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మామ కేసీఆర్, అల్లుడు హరీష్ ల మధ్య తగువు పెట్టే ప్రయత్నం చేసిన సంఘటన గజ్వేల్ ప్రజలకు తెలిసిందేనని, అప్పుడే ప్రతాప్ రెడ్డి నీచ సంస్కృతిని ప్రజలు అర్థం చేసుకొని తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల బాధ్యులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మోహన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో సందడి చేసిన మహిళలు

- లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జయభేరి, అక్టోబర్ 2:**

మేడ్చల్ జిల్లా లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ కాలనిలో మొదటి రోజు మహిళలంత కలిసి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబమైన బతుకమ్మలను తీరొక్క పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.



## భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం..

- అర్హులైన ప్రతి భూనిర్వసితులకు సరైన న్యాయం.
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 02 :**

వర్గల్: ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తానని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి హామీ ఇచ్చారు. భూ నిర్వాసితులు గత పది రోజులుగా టిజిఐఐసి లో ఆందోళన నిర్వహిస్తున్న నిరసన వద్దకు వచ్చి భూ నిర్వాసితులతో మాట్లాడారు. గత కేసిఆర్ ప్రభుత్వం వర్గల్ మండల కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల నిర్మాణానికి రైతుల వద్ద నుండి సుమారు 770 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కొని ఎకరాకు 10 లక్షల పరిహారాన్ని నామమంత్రంగా అందించి కోట్ల విలువైన భూములను టిజిఐఐసికి అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు అధికారులతో కుమ్మక్కై బలవంతంగా రైతులను భయభ్రాంతులకు గురిచేసి సంతకాలు సేకరించి భూములను లాక్కున్నారన్నారు. రైతులకు అందించిన పరిహారంలో అవకతవకలు జరిగినట్లు దృష్టికి వచ్చిందని దాన్ని సరిచేసే విధంగా ప్రయత్నాలు చేస్తామన్నారు. అనర్హులకు పరిహారంతో పాటు ప్లాట్లు చెందినట్లు సమాచారం వచ్చిందని వాటిని సమగ్ర సర్వేలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రైతులు న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలరాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, మాజి ఎంపీటీసీ ప్రవీణ్ నాయకులు ప్రభు, పొన్నాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ, జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమరం మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు పిలుపునిచ్చిన విధంగా స్వదేశీ వస్తువులు వాడాలని స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి గారు భారత దేశ ప్రధానిగా ఉంటూ ఎన్నో విశిష్ట కార్యక్రమాలు చేపట్టారు వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్, సీనియర్ నాయకులు జైత్వాల కిషన్, చంచల సురేష్, ఆంజనేయులు, బీజేవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ సుంకు నవీన్, వినోద్, ప్రవీణ్, మండల అమర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టి కాడి నవనీత, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడుచుకోవాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**జయభేరి, మేడ్చల్ :**

మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గాంధీ జయంతిని సందర్భంగా మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడని కొనియాడారు. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలలో మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో మూతబడిన ప్రభుత్వ మద్యం దుకాణాలు

# జనం జేబులకు భారీగా చిల్లు



ప్రైవేట్ వైన్‌షాప్‌లకు నోటిఫికేషన్ ఇవ్వడంతో ఏపీలో బార్ అండ్ రెస్టారెంట్‌లకు ముందే దసరా వచ్చేసింది. మద్యం దుకాణాల కేటాయింపుకు మరో పది రోజుల గడువు ఉండటం, ఉపాధికి భరోసా లేక పోవడంతో ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతబడ్డాయి. దీంతో బార్‌లలో విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. ప్రైవేట్ మద్యం దుకాణాలకు ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు మూతపడ్డాయి. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న 12వేల మంది తాత్కలిక ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. సోమవారం ప్రైవేట్ దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో వారంతా సమ్మె బాట పట్టారు. దీంతో బార్ అండ్ రెస్టారెంట్‌లలో క్వార్టర్‌పై రూ.50100 అదనంగా వసూలు చేసి విక్రయిస్తున్నారు. ఏపీలో ప్రైవేటు షాపులకు లాటరీ నిర్వహిస్తుండటంతో ఉద్యోగాలకు భద్రత కల్పించాలంటూ ప్రభుత్వ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్‌మెన్, సూపర్ వైజర్లు రోడ్డెక్కారు. ప్రభుత్వ మద్యం షాపులకు తాళాలు వేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 2,934 షాపులున్నాయి. వాటిలో మెజార్టీ దుకాణాలు మంగళవారం మూతపడ్డాయి. అధికారులు కొన్నిచోట్ల దుకాణాలు తెరిపించే ప్రయత్నాలు చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రైవేటు మద్యం షాపుల్ని నిర్వహించాలనే నిర్ణయంతో ప్రభుత్వ షాపులు కనుమరుగు కానున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు సమకూరేది. అందులో లోపాలను సవరిస్తే ఈ ఏడాది మరో ఏడెనిమిది వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చేదని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రైవేట్ మద్యం దుకాణాలకే ప్రభుత్వం మొగ్గు చూపడంతో ఇక ప్రభుత్వ మద్యం దుకాణాలు కనుమరుగు కానున్నాయి.

మరోవైపు దుకాణాల రద్దు కానుండటంతో ఉద్యోగాలు కోల్పోతామని అందులో పనిచేస్తున్నవారు ఆందోళన బాట పట్టారు. ఎక్సైజ్ డైరెక్టర్ కొద్ది రోజుల క్రితం వారితో చర్చించినా ఫలితం లేకపోయింది. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కొత్త షాపుల నోటిఫికేషన్ రావడంతో దుకాణాలను మూసేశారు.

**మద్యం లాభాలన్నీ బార్ అండ్ రెస్టారెంట్‌లకే...**

మద్యం దుకాణాల్లో పనిచేసే వారి ఆందోళనతో బార్ అండ్ రెస్టారెంట్లకు ఇబ్బడి ముబ్బడిగా సరుకు సరఫరా చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్సులను పునరుద్ధరించారు. గత నెలలోనే అన్ని బార్లకు కొత్త లైసెన్సుల జారీ పూర్తి చేశారు. సగటున రూ.85 లక్షల నుంచి కోటి రుపాయల వరకు లైసెన్స్ ఫీజుగా చెల్లించి విక్రయాలకు అనుమతులు పునరుద్ధరించుకున్నారు. తాజాగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే ఉద్యోగుల సమ్మెతో వారి వ్యాపారం రెట్టింపైంది. ఒక్కో క్వార్టర్ బాటిల్ విక్రయంపై గరిష్టంగా రూ.100 రుపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. దేశవాళీ తయారీ మద్యాన్ని బ్రాండ్లను బట్టి అదనపు ధర వసూలు చేస్తున్నారు.

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ...**

రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నిల్వలు తగ్గిపోయాయి. ఆ సరుకు మొత్తం బార్‌లకు సర్దుబాటు చేశారనే అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం దుకాణాల వేలం పూర్తి కాకపోవడంతో మరో 20 రోజులకు సరిపడా నిల్వలు ఏపీ బీసీఎల్ వద్ద ఉన్నాయని ఎక్సైజ్ శాఖ చెబుతోంది. సాధారణంగా 90,000 కేసుల ఐఎంఎఫ్ లిక్కర్, 23,000 కేసుల బీరును ఏపీలో రోజువారీ సగటు వినియోగంగా ఉంది. ప్రస్తుతం ఉన్న నిల్వలు కనీసం 20 రోజుల వరకు సరిపోతాయని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లిక్కర్ డిపోలలో 20 లక్షల కేసుల ఐఎంఎఫ్ఎల్, 5.6 లక్షల కేసుల బీర్ విక్రయానికి అందుబాటులో ఉందని ఎక్సైజ్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు.

అవుట్ లెట్ వారీగా ఏపీలో 6.93 లక్షల కేసుల ఐఎంఎఫ్ఎల్ సిద్ధంగా ఉందని, గతంలో ఉన్న సగటు వినియోగాన్ని పరిగణన లోకి తీసుకుంటే ఈ నిల్వ 9 రోజులు సరిపోతుందని చెబుతున్నారు. వరదలు తగ్గుముఖం పట్టడంతో మద్యం నిల్వల్ని కూడా ఎప్పటికప్పుడు పెంచుతున్నారు. గత సంవత్సరం సెప్టెంబరు నెలలో మద్యం విక్రయాల ద్వారా 2487 కోట్లు జరిగాయి. గత బుధవారం నాటికి రూ.1972 కోట్ల మేర విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ చివరికి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకున్నట్టు ఎక్సైజ్ శాఖ చెబుతోంది.

మరోవైపు రాష్ట్రంలో మంగళవారం 98 శాతం ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరుచుకున్నాయని ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఉద్యోగులు కొన్నిచోట్ల ఆందోళన బాట పట్టినా ఆ ప్రభావమేమీ లేదని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి దుకాణాలు తెరిచామని తెలిపారు. మంగళవారం రూ. 82 కోట్ల విలువైన మద్యం విక్రయించామని చెప్పారు. సాధారణంగా రోజుకు రూ.110120 కోట్ల విలువైన అమ్మకాలు జరుగుతుంటాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయాలు లేకపోవడంతో ఆ మేరకు లాభాలన్నీ బార్ అండ్ రెస్టారెంట్లకు దక్కుతోంది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున గండి పడుతోంది. కొత్తదుకాణాలు అక్టోబర్ 11 తర్వాత అందుబాటులోకి వస్తాయి. అప్పటి వరకు మద్యం తాగే వారి జేబులకు చిల్లు పడటం ఖాయంగా కనిపిస్తోంది.

# దుద్దెనపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



- తెలంగాణ సంస్కృతికి దర్పణం బతుకమ్మ ఉత్సవాలు

**జయభేరి, సైదాపూర్, అక్టోబర్ 2:**

తెలంగాణ సంస్కృతి కి ప్రతిబింబమైన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దునపల్లి గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా అందంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. మన పల్లె సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషకరంగా జరుపుకున్నారు.



## మంత్రి పైలెట్ వెహికల్ ఆక్సిడెంట్

- ముట్రాజ్ పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 02 :**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం పరిధిలో ముట్రాజ్ పల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగింది. బైకును ఢీకొన్న మంత్రి శ్రీధర్ బాబు పైలెట్ వెహికల్ మర్కుక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు కనకయ్య, బాలయ్య, భాను ప్రసాద్ లను హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి కి తరలిచారు.

# పరిశుద్ధ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కొత్త బట్టలు

**జయభేరి, సైదాపూర్ :**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ దుద్దెనపల్లి గ్రామంలో ఉపాధి హామీ ఆడిట్ జరిగినది. ఇందులో భాగంగా సంబంధించిన అధికారులు స్పెషల్ ఆఫీసర్ ఎం డి కాజా బసీరుద్దీన్, గ్రామ కార్యదర్శి రావుల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి సతీష్, గ్రామ ప్రజలు ఆడెపు రాజేందర్, చిన్న వెంకటేశం, చల్ల వెంకన్న, తోట రాజు, మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి, కేతిర్ రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అలాగే పరిశుద్ధ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కొత్త బట్టలు ఇవ్వడం జరిగింది.



## జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి అధ్యక్షుడు N VT, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్ సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ.. అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అని, సత్యం శాంతి అహింసలే చరిత పై చెరగని ముద్రవేసిన జాతిపిత అని, దేశ స్వతంత్రం కోసం అహర్నిశలు కష్ట పడిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీని అన్నారు, 1965 లో పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్నప్పుడు భారత దేశ రైతులను మరియు సైనికులను చైతన్యవంతం చేయడానికి లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ప్రజలు ఎప్పుడు గుర్తించుకుంటారని, భారతదేశానికి ప్రధానమంత్రిగా పని చేశారు అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి భాస్కర్, భాస్కర్ రెడ్డి, తాళ్ళ సురేష్, జయ రాములు, రాజకుమార్ రెడ్డి, వంగూరి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగుల ఆంజనేయులు, సలీం, గోపాల్, కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ సిబ్బంది G నవీన్ గౌడ్, మహేందర్, అశోక్, జహంగీర్ PET రజిత, కిషన్, ఉమేష్, సాజిత్, శ్రీరాములు, PET రాంచరణ్, డాన్స్ మాస్టర్ జగన్, షాబుద్దీన్, నరేష్, బాలరాజు, అంజి, రాము, రాజ్ కుమార్, ప్రవీణ్, చక్రపాణి, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అధ్యక్షులు చిదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు ఇమ్మడి భద్రయ్య, లకుమారపు మల్లయ్య, ఉప్పల శ్రీనివాసులు (చంటి) నీల బుచ్చయ్య, నీలా అశోక్, సముద్రాల చంద్రశేఖర్, కర్ణాటి కృష్ణయ్య, కర్ణాటి పురుషోతమ్, షీలా ధర్మయ్య, గోవిందు కొండయ్య, చీదెళ్ల శ్రీదేవి, బెల్దే మాధవి, ఆలంపల్లి పద్మ, బెజవాడ దివ్య, ఆలంపల్లి పార్వతమ్మ, బెజవాడ మల్లేశ్వరి, నీలా స్వప్న, శిలా ధనలక్ష్మి, సముద్రాల సత్య శ్రీవాణి, బండారు పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# మూవీభేరి

## 'ఫణి' వెనకున్న రహస్యం

కేథరిన్ ట్రెసా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఫణి'. వీఎన్ ఆదిత్య దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. ఓఎంజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమా బ్యానర్ లోగో, టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమం యూఎస్‌లోని డల్లాస్‌లో జరిగింది. బ్యానర్ లోగోను నిర్మాత అనిల్ సుంకర, టైటిల్‌ను తోటకూర ప్రసాద్ లాంచ్ చేశారు. లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇదని, థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కించామని దర్శకుడు వీఎన్ ఆదిత్య తెలిపారు. ఈ కథ తనను ఎంతగానో ఇంప్రెస్ చేసిందని, కెరీర్‌లో తొలిసారి మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ చేశానని కథానాయిక కేథరిన్ ట్రెసా పేర్కొంది. మొత్తం షూటింగ్ అమెరికాలోనే జరుపుతున్నామని, ఇప్పటికి యాభైశాతం చిత్రీకరణ పూర్తయిందని, పాన్ ఇండియా స్థాయిలో చిత్రాన్ని విడుదల చేస్తామని చిత్ర నిర్మాత, సంగీత దర్శకురాలు డాక్టర్ మీనాక్షి అనిపిండి తెలిపారు. ఈ చిత్రానికి రచన పద్మావతి మల్లాది, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వీఎన్ ఆదిత్య.





## నాని సరసన కేజీఎఫ్ ఫేమ్..

నాని కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. ప్రస్తుతం వైజాగ్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో నాని సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నది. కథానుగుణంగా ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, వైజాగ్ షెడ్యూల్‌లో శ్రీనిధి శెట్టి పాల్గొంటున్నదని చిత్ర బృందం పేర్కొంది. నాయకానాయికలపై కీలక ఘట్టాలను చిత్రీకరిస్తున్నామని, పోలీస్ ఆఫీసర్‌గా నాని పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారని చిత్ర బృందం పేర్కొంది. 2025 మే 1న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, రచనదర్శకత్వం: శైలేష్ కొలను.



## వేట్టయాన్ యాక్షన్ హంగామా.. రజనీకాంత్ డైలాగ్స్ హైలైట్

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం 'వేట్టయాన్‌ది హంటర్' ట్రైలర్ బుధవారం విడుదలైంది. ఈ సినిమాలో రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా కనిపించనున్నారు. 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దసరా సందర్భంగా ఈ నెల 10 ప్రేక్షకుల ముందుకురానుంది. ట్రైలర్ ఆద్యంతం యాక్షన్ అంశాలతో సాగింది. 'క్రైమ్ క్యాన్సర్‌లాంటిది. దానిని పెరగనివ్వకూడదు' 'నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినా నేను మాత్రం పోలీస్ వాడినే సార్. నా నుంచి వాడిని కాపాడటం ఎవరి వల్లా కాదు' అంటూ రజనీకాంత్ చెప్పిన డైలాగ్స్ హైలైట్‌గా నిలిచాయి. ట్రైలర్‌లో అమితాబ్‌బచ్చన్, రానా, ఫహాద్ ఫాజిల్ పాత్రలను పరిచయం చేసిన తీరు, వారు చెప్పిన డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. రజనీకాంత్ తనదైన స్టైల్, మేనరిజమ్స్‌తో మెప్పించారు. పోలీస్ వ్యవస్థకు, సంఘ విద్రోహక శక్తులకు మధ్య జరిగే పోరు నేపథ్యంలో సినిమాను తెరకెక్కించారని ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతున్నది. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందించారు.

## దసరాకు రామ్‌చరణ్ గేమ్ చేంజర్ టీజర్..

రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు రూపొందించిన ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ప్రచార పర్వంలో భాగంగా ఇటీవలే రెండో పాటను విడుదల చేశారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించడంతో టీజర్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నెలలోనే టీజర్‌ను రిలీజ్ చేస్తామని నిర్మాత దిల్‌రాజు కన్‌ఫర్మ్ చేశారు. తాజా సమాచారం ప్రకారం దసరా సందర్భంగా ఈ నెల 12న టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. రాజకీయ, సామాజికాంశాలను చర్చిస్తూ తనదైన శైలిలో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కియారా అద్వాణీ, అంజలి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సముద్రఖని కీలక పాత్రలను పోషిస్తున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com